క్లుప్తంగా

రోగులకు పండ్లు పంపిణీ

పోరుమామిళ్ల : పోరుమామిళ్లకు చెందిన అమెరికన్ ఫుట్‌బాల్ కెప్టెన్ సందీప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానులు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లెక్చరర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు : ఒకటో వార్డు పరిధిలోని మున్సిపల్ స్థలాన్ని ఎవరు ఆక్రమించకుండా నిరోధించేందుకు రూ.40లక్షలతో మంజూరైన ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి

ప్రొద్దుటూరు : రైతుల అభివృద్ధికి ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం కృషి చేస్తోందని సంఘం అధ్యక్షుడు తుపాకుల ప్రతాప్‌రెడ్డి తెలిపారు. లింగాపురం గ్రామంలోని ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా సహకార పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ అధికారులు బ్రహ్మానందరెడ్డి, సుగుణమ్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్వయంశక్తితో ఎదగాలి

బద్వేలు అర్బన్ : మహిళలు స్వయంశక్తితో ఎదగాలని 18వ వార్డు కౌన్సిలర్ మాచువల్లె వెంకటసుబ్బమ్మ, వార్డు ఇన్‌చార్జి రజనీకాంత్‌లు పేర్కొన్నారు. సంఘమిత్ర సంస్థ ఆధ్వర్యంలో ఎంపీఆర్ గ్రూప్ వృత్తిబడి, చేతివృత్తుల శిక్షణాలయం సహకారంతో త్యాగరాజకాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. సంఘమిత్ర అధ్యక్షుడు సొద్దలపెంచలయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

మైదుకూరు : కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం పట్టణంలోని పార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం పెద్ద సంఖ్యలో మహిళలు ఆకాశదీపానికి పూజలు, కుంకుమార్చన చేశారు.

సహకార జెండా ఆవిష్కరణ

బ్రహ్మంగారిమఠం : సోమిరెడ్డిపల్లె సహకారపరపతి సంఘం అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి మంగళవారం సంఘం కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార పరపతి సంఘంలో అప్పులు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి మరికొంతమంది రైతులకు సహకరించాలన్నారు. సంఘం సీఈఓ రామిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన కంటి సమస్యలు

చాపాడు : గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులలో కంటి సమస్యలు తగ్గిపోయాయని ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, లక్ష్మీపేటలో జెడ్పీ హైస్కూల్, ఖాదర్‌పల్లెలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మండల వైద్యాధికారులు శ్రీవాణి, కావ్య మాధురి, ఓబులేసుల పర్యవేక్షణలో 92 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు స్రవంతి, కీర్తి, ఆరోగ్య మేరి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరుకులు అందజేత

పోరుమామిళ్ల : మదర్‌థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దవరం దళితవాడకు చెందిన ముండ్లపాటి శేఖర్, ముండ్లపాటి చిన్నయ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, గిరిప్రతీక్‌రెడ్డితో పాటు రామమోహన్‌రెడ్డి, నాగరాజు, మురళి పాల్గొన్నారు.

దంతవైద్యునికి సన్మానం

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల రాఘవేంద్ర నగర్‌కు చెందిన రత్నకుమార్‌ను రాయలసేవా సమితి అధ్యక్షుడు రుద్రవరం వెంకటేశ్వర్లు, రచయిత బొల్లు రామమోహన్ తదితరులు సన్మానించారు. 2014లో ఆయన రిమ్స్‌లో దంతవైద్యంలో పట్టా తీసుకున్నారు. అనంతరం అమెరికాలోని 'యూనివర్సిటీ ఆఫ్ మ్యారీలాండ్ స్కూల్ ఆఫ్ డెంటిస్ట్రీ'లో అడ్వాన్స్ ఎడ్యుకేషన్ ఇన్ జనరల్ డెంటిస్ట్రీలో అత్యున్నత ప్రతిభ కనబరచి దంతవైద్యంలో అత్యున్నత పురస్కారమైన 'హారీ డబ్ల్యు ఎఫ్ డ్రెస్సెల్' అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్వగ్రామమైన పోరుమామిళ్లకు వచ్చిన సందర్భంగా ఆయనను సన్మానించారు.

భాషా నైపుణ్యం అవసరం

ప్రొద్దుటూరు కల్చరల్ : ఉపాధ్యాయులు భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం డివిజన్‌లోని ఎంఈఓలు, హెచ్‌ఎంలకు రెండు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిశీలకులు హరిప్రసాద్, జిల్లా విద్యాశిక్షణ సంస్థ అధ్యాపకుడు జాఫర్, రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

బద్వేలు అర్బన్ : ఆరోగ్యభారత్ ఫౌండేషన్ అధ్యక్షుడు రహీమ్ స్థానిక షాలోమ్ అనాథ శరణాలయంలో దుస్తులు పంపిణీ చేశారు.

ఇళ్ల స్థలాల జీఓను మార్చాలి

మైదుకూరు : జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం ఇచ్చిన జీఓలో మార్పులు చేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో విలేకరులు వినతి పత్రం అందజేశారు.

చంద్రబాబు నిప్పు కాదు.. అవినీతి చక్రవర్తి

- చంద్రబాబు మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరు
- ప్రజల సంక్షేమం కోరే వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేద్దాం
- ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


గోపవరం: లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ


వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ఖాజీపేట : చంద్రబాబు ప్రతి సభలో నేను నిప్పు అని చెప్పుకునే వారు.. కానీ నేడు ఆయన చేసిన పాపాలు బయటపడుతున్నాయి.. అవినీతి చక్రవర్తిగా మారిపోయారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి విమర్శించారు. ఖాజీపేట మండలం కూనవారిపల్లె గ్రామంలో ఈ రాష్ట్రానికి మళ్లీ సీఎం జగన్ ఎందుకు అవసరం అంటే అనే కార్యక్రమం జరిగింది. రైతు భరోసా కేంద్రంలో పంచాయతీలో లబ్ధి పొందిన పథకాల పట్టికతో పాటు పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి మోసగించడంలో దిట్ట అన్నారు. ప్రజలు వారి మోసాలను గుర్తించారన్నారు. ఆయన పాలనలో ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలు చేశారని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వివరించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, జెడ్పీ కోఆప్షన్‌సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, చెమ్ముళ్లపల్లె సర్పంచ్ చంద్రశేఖర్, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, బి.కొత్తపల్లె నాయకుడు బి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

మేలు చేసిన వారినే మళ్లీ ఆదరించండి

మైదుకూరు : మాట తప్పకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి మేలు చేసిన వారిని మళ్లీ ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని ఏడో సచివాలయం పరిధిలో ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి, మేనేజర్ పరమేశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, సచివాలయ కన్వీనర్ కూశెట్టి రాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, భరత్ కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు దండు సుబ్బయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మేలు చేసి ఉంటేనే ఓటు వేయండి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మీకు మేలు జరిగిందని భావిస్తేనే మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. 10వ సచివాలయం పరిధిలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చౌడేశ్వరి సర్కిల్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. మిగతా రాష్ట్రాలకంటే కరోనాను అరికట్టడంలో మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాలను యథావిధిగా అమలు చేశారన్నారు. తర్వాత రోజుల్లో విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిసెట్టి బాబు, కోనేటి సునంద, చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాయపురెడ్డి, గడ్డం సురేష్, కౌన్సిలర్లు జిలాన్, కమాల్, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, మాజీ కౌన్సిలర్ రమణమ్మ పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం

ప్రొద్దుటూరు : సీఎం జగన్‌తోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. దొరసానిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్ఠాది శారద, సర్పంచ్ అవర ఈశ్వరమ్మ మునివర, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా తెలిపారు. 18వ సచివాలయం పరిధిలో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి వివరించారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ సుధ

గోపవరం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో భాగంగా గోపవరం సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా సచివాలయం పరిధిలోని కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించారు. అనంతరం చిన్న గోపవరంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సరస్వతమ్మ, సర్పంచ్ వెంకటలక్షుమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, యూత్ నాయకుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వల్లెరవారిపల్లె సచివాలయం ఆవరణలో మంగళవారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కల్లూరు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : రంగసముద్రం-1 వ సచివాలయం వద్ద రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు సీఎం కావాలి కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలోని రేకలకుంట సచివాలయం 2 అగ్రహారంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్, ఎంపీడీఓ వెంగమునిరెడ్డిలు పాల్గొన్నారు.

బి.కోడూరు : బి.కోడూరు సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ సర్పంచ్ మునిరెడ్డి, జెడ్పీటీసీ దావీదు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ వలన కలిగిన లబ్ధిని వివరించాలి

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలన కలిగిన లబ్ధి ప్రతి కుటుంబానికి వివరించాలని మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు పీరయ్య, మునేంద్ర, ఎంపీటీసీ సీమోన్, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించండి

దువ్వూరు : సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. దువ్వూరు సచివాలయం-1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, సర్పంచ్ చెంద్రాయుడు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కలసపాడు : సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు ఏపీకి జగన్ కావాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. తెల్లపాడు సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కాగానే సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారని చెప్పారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, నూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌బీ, మండల ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయం పాటించాలి

గోపవరం : సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం, మధ్యాహ్నం మూడు పూట్ల హాజరు తప్పనిసరిగా వేయాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కలిసి కులగణనను పక్కాగా చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ హసీనా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించండి

రాజుపాళెం : ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవనం సాగించాలని ఎస్ఐ రాజగోపాల్ సూచించారు. మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామంలో ముఠా కక్షలు వీడండి అనే కళాజాత కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఏఎస్ఐ సిద్దయ్య, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, పోలీసు నరేష్, కళాజాత హెడ్ కానిస్టేబుల్ నర్సారాం పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటించాలి

చాపాడు : ప్రతి పంచాయతీ స్వచ్ఛతగా ఉండాలని.. గ్రామాలలో ప్రతి ఒక్కరూ చెత్తను బుట్టలలో వేసేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. స్థానిక మండ పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం 22 పంచాయతీలకు 1600 చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అన్నమాచార్య కీర్తనలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో నామా ఎరుకలయ్య, కమలాక్షమ్మ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం జానకిరామయ్య ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు అందరిని అలరించాయి.

హాస్టల్ బాలికల సంరక్షణకు ప్రత్యేక చర్యలు


మాట్లాడుతున్న తహసీల్దార్ నజీర్ అహ్మద్


ప్రొద్దుటూరు : ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న బాలికల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. మండల పరిధిలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పోలీసు అధికారులతో మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వారం ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. హాస్టళ్లకు సంబంధం లేని మగ వారు ఎవ్వరు హాస్టళ్లలోకి ప్రవేశించడానికి అనుమతి లేదన్నారు. చాలా వరకు మహిళా సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓ గురుప్రసాద్, టూటౌన్, త్రీటౌన్ సీఐలు ఇబ్రహీం, రమణ, రూరల్ ఏఎస్ఐ మురళీ మోహన్‌తోపాటు హెచ్‌డబ్ల్యూఓలు పాల్గొన్నారు.

భూమి విలువ ఎకరా రూ.27 లక్షలు

రామేశ్వరం పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూమి విలువను ఎకరా రూ.27లక్షలుగా నిర్ణయించినట్లు తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. భూ నిర్వాసితులతో మంగళవారం సాయంత్రం తన ఛాంబర్‌లో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం 2.59 ఎకరాల భూమి అవసరమని, ఈ భూమికి సంబంధించిన రైతులకు ఎకరా రూ.27 లక్షల ప్రకారం చెల్లిస్తామని స్పష్టం చేశారు.

నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి


బద్వేలులో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరమణ


చాపాడు:ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం

బద్వేలు అర్బన్ : నేటి విద్యార్థులు దివంగత ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆర్డీఓ ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్య, ఎంఈఓ ప్రమీలాదేవి, ఇన్‌చార్జి హెచ్‌ఎం కరీముల్లా పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, గ్రంథాలయంలో, నర్సింగపల్లె ఎంపీపీ పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ అఫ్రిది, జెడ్పీహైస్కూలులో డాక్టర్ మార్కారెడ్డి, నర్సింగపల్లె ఎంపీపీ పాఠశాలలో ఎంఈఓ రత్నస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని పుట్టపర్తి నారాయణాచార్యులు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి ఉప విద్యాశాఖాధికారితో పాటు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, వైవీఎస్ మున్సిపల్ బాలికల హైస్కూల్ హెచ్‌ఎంలు గుర్రప్ప, కాశీప్రసాద్‌రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, గ్రంథాలయాధికారి తిరుపతమ్మ పూలమాల వేసి నివాళి అర్పించారు.

కిడ్డీ సేవింగ్ స్కీం ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మోడంపల్లెలోని డీబీసీఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా భగత్‌సింగ్ కాలనీ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ చౌడం హైమావతి కిడ్డీ సేవింగ్స్ ఖాతా స్కీం ప్రారంభించారు. హెచ్‌ఎం ఎస్‌వీ వేణుగోపాల్ రావు,బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఎం.సుజిత పాల్గొన్నారు.

చాపాడు : శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె.శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జానకీరామ్, ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయుడు అజీజ్ అహమ్మద్, బీడీసీ రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో..

చాపాడు : పల్లవోలు వద్ద ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్కూల్ కరస్పాండెంటు వి.జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రాజుపాళెం : గ్రంథాలయం అందరికి అందుబాటులో ఉండి విజ్ఞానాన్ని అందిస్తోందని ఇన్‌చార్జి హెచ్‌ఎం చంద్ర ఓబుళరెడ్డి అన్నారు. రాజుపాళెం గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్వజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ నంద్యాల వెంకటశివారెడ్డి,గ్రంథాలయ అధికారి ప్రతాపుడు, ఉపాధ్యాయులు రషీద్‌ఖాన్, హరిప్రియ పాల్గొన్నారు.

అట్లూరు : అట్లూరులో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు గౌరీశంకర్, రమేష్‌యాదవ్, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి రచయిత జింకా సుబ్రహ్మణ్యం పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మునిభాస్కర్ రాజు, వెంకటేశులు, విశ్రాంత వైమానిక దళ అధికారి కొండయ్య, సోములవారిపల్లె పంచాయతీ కార్యదర్శి హరినాథ్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు. హౌసింగ్ బోర్డులోని భవిత శిశు విహార్ కేంద్రంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. గీతాంజలి హైస్కూల్‌లో విద్యార్థులు నెహ్రూ మాస్కులతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి, హెచ్‌ఎం సూర్యకుమారి బహుమతులు అందించారు.

మైదుకూరు : వనిపెంట గ్రంథాలయంలో ఉపాధ్యాయులు రవికుమార్, సురేష్, సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.

ఘనంగా ఆరోగ్యమాత విగ్రహ ప్రతిష్ట


మేరీమాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : మండల పరిధిలోని కోనసముద్రం పంచాయతీ ఎల్లుగారిపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్యమాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఆరోగ్యమాత విగ్రహాన్ని, మంటపాన్ని కడప మేత్రాసన పీఠాధిపతి గాలిబాలి, కర్నూలు జిల్లా నందికొట్కూరు ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరిసుధలతో కలిసి ప్రారంభించారు. పీఠాధిపతి గాలిబాలి మాట్లాడుతూ సల్లా మనోహర్ పుట్టిన ఊరికి కృతజ్ఞతగా ఆరోగ్యమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. దివ్యబలిపూజ నిర్వహించారు. విచారణ గురువులు ఫాదర్ టి.రమేష్, ఎం.డి.ప్రసాద్‌రావు, జాలా విజయభాస్కర్, విజయబాబు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ జయసుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

- రూ.3 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా రోడ్డు నిర్మాణం
- నేడు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, భక్తులు

తొలగిన దారిద్ర్యం!


నాడు బురదమయంగా మారి అధ్వాన్నంగా ఉన్న శివాలయం రహదారి (ఫైల్)


నేడు సుందరంగా రూపుదిద్దుకున్న శివాలయం రహదారి

బద్వేలు అర్బన్ : చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి గతుకులమయంగా ఉన్న శివాలయం దారికి మోక్షం లభించింది. ఏళ్ల నాటి ప్రజల కోరిక తీరింది. మున్సిపాలిటీలోని 10, 11 వార్డుల పరిధిలోని శివాలయానికి వెళ్లే రహదారి కొన్నేళ్లుగా అధ్వాన్న స్థితిలో ఉండేది. ముఖ్యంగా వార్డు పరిధిలోని పురాతన రూపరాంపేట శివాలయానికి కార్తీక మాసంలో, పండుగల సమయంలో వెళ్లే భక్తులు నరకయాతన పడుతుండేవారు. అలాగే ఆయా వార్డుల పరిధిలోని రాధాక్రిష్ణ నగర్, పూర్ణోమానగర్, ఐన్స్టాప్‌నగర్, జంగాలకాలనీ, గౌరీశంకర్‌నగర్‌లకు చెందిన ప్రజలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఈ దారిలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు. ఈ నేపథ్యంలో బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.130 కోట్ల నిధులలో రూ.3 కోట్ల వ్యయంతో 2.50 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. దీంతో ఏళ్ల తరబడి గతుకుల రోడ్డుతో ఇబ్బందులు పడ్డ ప్రజలు, శివాలయానికి వెళ్లే భక్తులు రహదారి బాగు పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ప్రారంభం

నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం రోడ్డును బుధవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఏళ్ల తరబడి గతుకులమయమైన రోడ్డుతో ఇబ్బంది పడ్డ ప్రజలను పలుకరిస్తూ నెల్లూరు రోడ్డు నుండి శివాలయం వరకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, స్థానిక నాయకులు పాదయాత్ర చేయనున్నారు.